http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 2 అక్టోబర్ 2022

సంపుటి : 2 సంచిక : 330

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 4 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# అన్ని రంగాల్లో తెలంగాణ ముందంజ



- కేంద్రం వివక్ష చూపినా దేశానికే దిక్సూచిగా తెలంగాణ
- వరంగల్లో వైద్యకళాశాల ప్రారంభోత్సవంలో సీఎం కేసీఆర్
- దేశంలో విద్వేషాలకు కుట్ర.. సమర్థనీయం కాదు
- భవిష్యత్ మీది.. భారతదేశం మీదన్న కేసీఆర్
- కేంద్రం వివక్ష చూపినా వైద్య రంగంలో మిషన్ తో ముందుకు వెళ్తున్నాం
- 33 జిల్లాల్లో 33 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు కృషి
- కేంద్ర మంత్రులు తిట్టిపోయిన మరునాడే అవార్డులు వస్తున్నాయి: సీఎం కేసీఆర్

**వరంగల్:**

అన్ని రంగాల్లో తెలంగాణ నెంబర్ వన్‌గా ఉందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష చూపుతోందని విమర్శించారు. రాష్ట్రానికి ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. వైద్య విద్య కోసం రష్యా చైనా, ఉక్రెయిన్ వెళ్లా?ల్సిన అవసరం లేదని తెలిపారు. రాష్ట్రంలోనే వైద్య విద్య చదివేందుకు సరిపడా సీట్లు ఉన్నాయని పేర్కొన్నారు. 2014కు ముందు రాష్ట్రంలో అయిదు కాలేజీలు ఉండగా.. కొత్తగా 12 మెడికల్ కాలేజీలు తెచ్చుకున్నామని తెలిపారు. హరీశ్‌రావు సారథ్యంలో ఇది సాధ్యమైందన్న కేసీఆర్.. త్వరలోనే జిల్లాకొక మెడికల్ కాలేజీ వస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ వరంగల్ జిల్లాలో పర్యటించారు. ఉదయం 11 గంటలకు ములుగు రోడ్డులో దామెర వద్ద ఉన్న ప్రతిమ హాస్పిటల్ కు చేరుకున్న ఆయన ప్రతిమ రిలీఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, మెడికల్ కళాశాలను ప్రారంభించారు. అనంతరం వరంగల్ సెంట్రల్ జైలు స్థలంలో నూతనంగా నిర్మిస్తున్న మాలీ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రతిమ రిలీఫ్ ఇన్స్టిట్యూట్ -మిగతా3లో

सत्यमेव जयते

जल शक्ति मंत्रालय

MINISTRY OF JAL SHAKTI

DoWR, RD & GR

## మిషన్ భగీరథకు జల్ జీవన్ మిషన్ అవార్డు ప్రకటించలేదు

- కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ
- తెలంగాణ మంత్రుల వ్యాఖ్యలకు కేంద్రం కౌంటర్
- తెలంగాణకు జల్ జీవన్ మిషన్ అవార్డు వచ్చినట్లుగా వార్తలు
- ఈ వార్తలను ఖండించిన కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ
- ఈ అవార్డు కోసం తెలంగాణను అంచనాలోకే తీసుకోలేదని వెల్లడి
- మిషన్ భగీరథ నీటి నాణ్యత జల్ జీవన్ మిషన్ నిబంధనలకు లోబడి లేదని వివరణ

**ఢిల్లీ:**

రాష్ట్రంలోని అన్ని గృహాలకు రక్షిత మంచి నీటిని అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మిషన్ భగీరథకు కేంద్రం జల్ జీవన్ మిషన్ పురస్కారం ఇచ్చినట్లు రెండు రోజుల క్రితం వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై తాజాగా శనివారం కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ స్పందించింది. తెలంగాణ పథకం మిషన్ భగీరథకు జల్ జీవన్ మిషన్ అవార్డు దక్కిందనడం అబద్ధమని ఆ శాఖ తెలిపింది. ఈ అవార్డు కోసం మిషన్ భగీరథ పథకాన్ని అసలు అంచనాలోకే తీసుకోలేదని కూడా ఆ శాఖ వెల్లడించింది. తెలంగాణ మంత్రుల వ్యాఖ్యలకు కౌంటర్ ఇస్తూ కేంద్ర జలశక్తి శాఖ ప్రెస్ నోట్ విడుదల చేసింది. మిషన్ భగీరథకు జాతీయ అవార్డు ఇచ్చారనడం అబద్ధమని కేంద్రం స్పష్టం చేసింది. మిషనల్ భగీరథ -మిగతా3లో



## భారత్‌లో 5జీ సేవలు ప్రారంభం..

- నాలుగు నగరాల్లోనే అందుబాటులోకి
- ఢిల్లీలో ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీ
- ఈ నెలలో 4 నగరాల్లో సేవలు అందుబాటులోకి తేనున్న జియో 5జీ
- దేశం మొత్తం రావడనికి రెండేళ్లు పట్టే అవకాశం
- టెలికాం కంపెనీల స్టాల్లను సందర్శించిన పీఎం
- 5జీ ఉత్పత్తుల వివరాలను ప్రధానికి వివరించిన టెలికాం సంస్థల ప్రతినిధులు

-3లో

## నవంబర్‌లో మునుగోడు ఉప ఎన్నిక



- చౌటుప్పల్‌లో బీజేపీ నేతలతో సునీల్ బన్సల్ భేటీ
- మునుగోడు ఉప ఎన్నికలపై కీలక చర్చ
- ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తుందన్న బన్సల్
- ఇంచార్జీలంతా నియోజకవర్గంలోనే ఉండాలని ఆదేశం

-3లో



## వైఎస్సార్ కుటుంబాన్ని విచ్ఛిన్నం చేసింది సజ్జల రామకృష్ణారెడ్డే

- తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్
- హరీశ్ రావు వ్యాఖ్యలపై స్పందించిన సజ్జల
- సజ్జల స్పందనపై ఘాటుగా రిప్లై ఇచ్చిన గంగుల
- వైసీపీని సజ్జల ఉడుములా పట్టేశారని ఆరోపణ
- తమ జోలికి రావొద్దని వైసీపీ నేతలకు సూచించిన తెలంగాణ మంత్రి

**హైదరాబాద్:**

తెలుగు రాష్ట్రాల మధ్య మరోమారు మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. ఏపీలో ఉపాధ్యాయులపై కేసులు పెట్టి జైల్లో వేస్తోందని వైసీపీ సర్కారుపై తెలంగాణ మంత్రి హరీశ్ రావు ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై ఏపీ మంత్రులు, వైసీపీ కీలక నేతలు వరుసగా విమర్శలు గుప్పించారు. కేసీఆర్‌తో హరీశ్ రావుకు విభేదాలుంటే వాళ్లే పరిష్కరించుకోవాలని వైసీపీ ప్రధాన కార్యదర్శి, ఏపీ ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా తెలంగాణ మంత్రి గంగుల కమలాకర్ శనివారం స్పందించారు. పచ్చని కుటుంబాలను విడదీయడంలో సజ్జల రామకృష్ణారెడ్డి సిద్ధహస్తుడని గంగుల ఆరోపించారు. ఇప్పటికే వైఎస్సార్ కుటుంబాన్ని సజ్జల విచ్ఛిన్నం చేశారని ఆరోపించారు. తల్లిని కొడుకును విడదీసిన -మిగతా3లో



## శుక్రవారం నామినేషన్.. శనివారం రాజీనామా

- నామినేషన్ సమర్పించిన మరునాడే రాజీనామా చేసిన ఖర్గే
- కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఖర్గేకు ఖాయమైనట్టేనా?
- రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా ఖర్గే రాజీనామా
- రాజీనామాను సోనియా గాంధీకి పంపిన ఖర్గే
- పార్టీని నడిపే బాధ్యత తీసుకునేందుకే నిర్ణయం తీసుకున్నట్టు ప్రచారం

**న్యూఢిల్లీ:**

కాంగ్రెస్ జాతీయ అధ్యక్ష పదవి గాంధీ కుటుంబ విధేయుడు, సీనియర్ నేత మల్లికార్జున్ ఖర్గేనే వరించే అవకాశం కనిపిస్తోంది. పార్టీ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసిన ఒక రోజు తర్వాత ఆయన రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడి పదవికి రాజీనామా చేయడం ఇందుకు బలం చేకూరుస్తోంది. పార్టీలో ఒకే వ్యక్తికి ఒకే పదవి -మిగతా3లో

# దేశ భవిష్యత్‌ను మార్చే యాత్ర!

- రాహుల్ గాంధీ జోడో యాత్రను విజయవంతం చేస్తాం
- చరిత్రలో ఒక కీలకమైన ఈ యాత్రలో పాల్గొనడం తమకు గొప్ప అవకాశం
- అక్టోబర్ 24న రాహుల్ గాంధీ జోడో యాత్ర తెలంగాణలోకి ప్రవేశం
- తెలంగాణ, మహారాష్ట్ర నేతలతో కలిసి సమన్వయ బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని నిర్ణయం



**హైదరాబాద్:**

భారత్ జోడో యాత్ర దేశ భవిష్యత్తును మార్చే యాత్ర అని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు గాంధీ చేపట్టిన దండి యాత్రలా... భారత్ జోడో యాత్ర చరిత్రలో నిలిచిపోతుందన్నారు. చరిత్రలో ఒక కీలకమైన భారత్ జోడో యాత్రలో పాల్గొనడం ఒక గొప్ప అవకాశమని తెలిపారు. హైదరాబాద్ మణికొండలోని ఏఐసీసీ కార్యదర్శి సంపత్ నివాసంలో మహారాష్ట్ర భారత్ జోడో యాత్ర పరిశీలన బృందంతో జరిగిన సమావేశానికి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. మహారాష్ట్ర భారత్ జోడో యాత్ర పరిశీలన బృందంతో కీలక చర్చలు జరుపుతున్నట్టు రేవంత్ వివరించారు. రాహుల్ జోడో యాత్రకు విశేష -మిగతా3లో

## మరింత తగ్గిన వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధర

ఒక్కో సిలిండర్ పై రూ.25-32 వరకు తగ్గింపు

అంతర్జాతీయ మార్కెట్లో ధరలు తగ్గిన ప్రభావం

తక్షణమే అమల్లోకి వచ్చిన కొత్త రేట్లు. గృహ ఎల్పీజీ సిలిండర్ల ధరలో మార్పు లేదు



# ఎస్సీలకు, ఎస్టీలతో సమాన హక్కులు కల్పించాలి





**ములుగు అడిషనల్ కలెక్టర్ కు వినతి**

**దళితవాడలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలి**

**సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్**

**అగ్నిధార న్యూస్ (ములుగు):**, ఏజెన్సీ దళితులకు ఏజెన్సీ వాసులుగా గుర్తించి ఎస్టీలతో పాటు సమాన హక్కులు కల్పించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ గణేష్ కు శనివారం నాడు ములుగు జిల్లా సభ్యులతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్ళుగా ఏజెన్సీ ప్రాంతంలో నేతకాని దళిత-గిరిజనులు అన్నా-దమ్ముల్లాగా కలిసి మెలిసి జీవిస్తున్న క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళిత బంధు పథకం పై కొన్ని గిరిజన సంఘాలు కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం దళిత సమాజాన్ని తీవ్రంగా కలిచివేసిందన్నారు.. ఐదవ షెడ్యూల్ ఏజెన్సీ ప్రాంతాల్లో దళిత సామాజిక వర్గాల ప్రజలు ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధికి నోచుకోలేదన్నారు. కూలీ, నాలి పనులు చేసుకుంటూ..ఎందరో నిరుపేద దళితులు జీవనం సాగిస్తున్నారన్నారు.. అటు పుట్టిన భూమిపై హక్కు లు లేక ఇటు ఉద్యోగ నియామకాల్లో అవకాశాలు లేక రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎటువంటి అభివృద్ధికి జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకం ద్వారా కొందరి జీవితాల్లో వెలుగులు నిండుతాయని అనుకున్న తరుణంలో కొన్ని గిరిజన సంఘాలు దళిత బంధు పథకంపై కోర్టును ఆశ్రయించడం చాలా బాధాకరమని అన్నారు..ఎన్నో అవమానాలు బరిస్తున్న దళిత కుటుంబాల పట్ల సోదర సమానులైన గిరిజన సంఘాలు ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పథకాలకు మోకాలడ్డటం శోచనీయమన్నారు.. ఏజెన్సీ చట్టాలను దళితులు ఏనాడు వ్యతిరేకరించలేదని, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా గిరిజన సంఘాలు,ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు రాజ్యాంగం ప్రకారం కల్పించి నటువంటి హక్కులను అడ్డుకోవడం సరైనది కాదని,రాజ్యాంగం ప్రకారం ఎస్సీ/ఎస్టీ/బీసీ వర్గాలు ఇప్పటికే వెనుకబడి ఉన్నాయని వారికి ప్రభుత్వం అందిస్తున్న చేయూతను పెద్దమనుసుతో ఆలోచించి సహకరించాలని కోరారు. ఏజెన్సీలో దళితులు తాతల తండ్రుల కాలం నుండి అక్కడే పుట్టి, అక్కడే పెరిగి అక్కడే చస్తున్నారని, అయినా రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన హక్కులు పొందడం లేదని అన్నారు, రాజ్యాంగం ప్రకారం దేశంలో పుట్టిన ప్రతి పౌరుడు ఎక్కడైనా నివసించ వచ్చని అట్టి పౌరునికి ఉండడానికి ఇల్లు కట్టుకోవడానికి బట్ట, తినడానికి తిండి, విద్య వైద్యం, ఉపాధి మొదలైన సదుపాయాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాలని ఉందన్నారు. మధ్యలో 1/70 చట్టం, జీవో 3 తీసుకొచ్చి ఏజెన్సీ దళితులకు అన్యాయం చేస్తున్నారన్నారు. ఇప్పటకైనా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు 5 వ, 6 వ షెడ్యూల్డు ప్రాంతాల్లో ఉన్న దళితుల జీవన పరితులపై అధ్యయనం చేసి ఎస్టీలతో ఎస్సీలకు సమాన హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. దళిత గ్రామాలను గ్రామపంచా యతీలుగా ఏర్పాటు చేయాలని . ఏజెన్సీ దళితులకు ప్రత్యేక ఎస్సీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఇంతకాలం నష్టపోయిన దళితులను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా సాధన సమితి అధ్యక్షులు ముంజాల బిక్షపతి, సమతా సైనిక దళ్ నాయకులు దుర్గం విశ్వనాథ్ , నవీన్,దుర్గం ప్రకాష్, బసర్కారి మల్లయ్య, కావేరి బాబు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు

## గిరిజనుల అభివృద్ధి ధ్యేయం



**అగ్నిధార న్యూస్ "(సంగారెడ్డి)"** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనుల అభివృద్ధి కొరకు 6% శాతం ఉన్న రిజర్వేషన్‌ను 10% శాతముకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం పట్ల జహీరాబాద్ గిరిజన నాయకులు మాజీ కాన్సిలర్ మోతీరం రాథోడ్ ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బి.అర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అలాగే స్థానిక శాసన సభ్యులు కె.మణిక్‌రావు కు సన్మానించి మిఠాయి తింపిచి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సయ్యద్ మొహిద్దిన్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు శెట్టి రాథోడ్, ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, జహీరాబాద్ తెరాస పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు విజయ్‌రాథోడ్, ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షులు మోహన్‌చవాన్, సర్పంచులు ఉమేష్‌లాల్ రాంశెట్టి, గోపాల్, మాజీ సర్పంచ్ శంకర్, నాయకులు ప్రేమ్‌సింగ్, భీంసింగ్, వాసు పవర్, శ్రీను పవర్, గులాబ్‌సింగ్, మధు, తులసిరామ్, గోవర్ధన్, రఘునాథ్, బంష నాయక్, పండురామ్ రాథోడ్, తులసిరామ్, లక్ష్మణ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం



**అగ్నిధార న్యూస్ "(సంగారెడ్డి)"** ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సంఘం (టీ ఆర్ ఎస్ ఎం ఏ ) నూతనంగా ఎన్నికైన కార్యవర్గం సభ్యులు వివిధ పాఠశాలల కరస్పాం డెంట్లు జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్ రావు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది. అనంతరం (టీ ఆర్ ఎస్ ఎం ఏ ) సభ్యులు ఆఫీసు కొరకు స్థలం నిర్మాణము కొరకు నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కి మెమొరండం ఇవ్వడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన సభ్యులకు ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దశరథ్ రెడ్డీ, టి కృష్ణ రెడ్డీ, మొహమ్మద్ ముజహీద్, సునీల్ కుమార్, అయ్యప్ప రెడ్డీ, క్రిస్టోఫర్, శ్రీశైలం, గౌతం, శ్రీనివాస్ రెడ్డి, యేసురత్నం, విఠల్, బి నాగన్న, మోహన్ రెడ్డి మధు తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



**అగ్నిధార న్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా ఝూరసంగం మండలం లోని బర్దిపుర్ గ్రామా నికి చెందిన చెందిన సిహెచ్ వినోదమ్మ భర్త నర్సింలు జి సవిత భర్త శ్రీశైలం అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిస్త పొందిన బిల్లు ను సీఎంఆర్ఎఫ్ కింద జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అప్లయ్ చేసుకున్న లబ్ధిదారులకు మంజూరు అయిన .1,20,000 (60,000౦60,000) రూపాయల విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులనును జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావ్ ఈరోజు క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు సంగమేశ్వర్ గ్రామ సర్పంచ్ కృష్ణ, ఎంపీటీసీ రాజు తదితరులు ఉన్నారు.

## అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి



**అగ్నిధార న్యూస్ ( సంగారెడ్డి జిల్లా)** శనివారం రోజు న్యాల్కల్ మండల కేంద్రం, మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ అంజమ్మ అధ్యక్షతన నిర్వహించిన " సాధారణ సర్వసభ్య సమావేశం "లో మాట్లాడుతున్న జడ్పీటీసీ స్వప్నభాస్కర్..ఈ సందర్భంగా జడ్పీటీసీ స్వప్నభాస్కర్ మాట్లాడుతూ ఎన్ని సమావేశాలు జరుపుకున్న కొంతమంది అధికారుల నిర్లక్ష్యం వలన గ్రామాలలోని పనులు అసంపూర్తిగానే ఉన్నాయన్నారు.ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయముతో పని చేసినపుడే మండలాన్ని అన్నీ రంగాలలో అభివృద్ధి చేసుకోవచ్చు అని కోరారు..కాబట్టి అధికారులు బాధ్యతాయుతంగా త్వరితగతంగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, మీకు ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.. కార్యక్రమంలో ఎంపీపీ అంజమ్మ, వైస్ ఎంపీపీ గౌసొద్దీన్, ఎంపీడీఓ సుమతి,ఎంఆర్ఓ ఆంటోనీ, వివిధ గ్రామాల ఎంపీటీసీ లు..సర్పంచ్ లు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం

**రామగుండంశాసనసభ్యులు కోరుకంటి చందర్**



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండాన్ని సుందరంగా తీర్చిదిద్దడమే లక్ష్యం గా పనిచేస్తున్నమని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తలో నూతనంగా ఎర్పాటు చేసిన తెలంగాణ ఆమరవీరుల చిహ్నం, గాంధీ విగ్రహా లను ఎమ్మెల్యే పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... గోదావరిఖని ప్రధాన చౌరస్త ప్రధాన కుడలి సుందరీకరణకు నిధులను వెచ్చించి సుందరంగా తీర్చిదిద్దడం జరుగు తుందన్నారు. అదివారం గాంధీ జయంతి సందర్భంగా ప్రధాన చౌరస్తలో గాంధీ విగ్రహం తర్వగతిన ఎర్పాటు చేయించామన్నారు. గాంధీ జయంతిని ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు రామగుండం మున్సిపల్ కమీషనర్ సుమన్రావు కార్పోరేటర్లు ఇంజపురి పులిందర్ సాగంటి శంకర్ కో ఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్ నాయకులు అడ్డాల రామస్వామి కలువల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో సాధన చేయాలి

**రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):**విద్యార్థులంతా ఒక లక్ష్యం పెట్టుకుని సాధన చేయాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం స్దానిక ప్రభుత్వ జూనియర్ కళశాలలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే గారు పాల్గొని మాట్లాడారు. సమాజంలో గోప్పగా ఉన్నతంగా ఎదగాలన్నా సంకల్పం విద్యార్థులందరిలో ఉండాలన్నారు. తల్లిదండ్రులు కోరికలు నెరవేర్చిచే మన జీవితాలకు నీజమైన అర్థం పరమార్థం అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ అంజయ్య సీనియర్ పాత్రికేయులు దయానంద్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల రిజర్వేషన్ల పెంపుపై హర్షం

**అగ్నిధార న్యూస్ మంచిర్యాల** తెలంగాణలో గిరిజనులకు 10 శాతం మేరకు రిజర్వేషన్లు పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయడం పట్ల దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం మంచిర్యాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాలుగా గిరిజనులు సాగించిన పోరాటాల ఫలితంగా రిజర్వేషన్ పెంచుతూ ప్రభుత్వం 33 జీవో జారీ చేసింద న్నారు. అనగారిన వర్గాల రిజర్వేషన్ల శాతాన్ని కూడా పెంచు తూ పార్లమెంట్ లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వస్తే బీసీ కుల గణన చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చిన బిజెపి పార్టీ నేడు ఆ హామీని అమలు చేయకపోవడమే దేశంలోని 60 కోట్ల మంది బీసీలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని వారు తెలిపారు. గిరిజన రిజర్వేషన్లు పెంచితే బహుజన వర్గాలకు అన్యాయం జరగనుంది అంటూ కొందరు చేస్తున్న దుష్ప్రచారం తప్పని వారు పేర్కొన్నారు. బిసి ఎస్సీ ఎస్టీ వర్గాల మధ్య అనైక్యత ను సృష్టించేందుకు మనువాదులు చేస్తున్న కుట్రలను బహుజన వర్గాలు ఐక్యంగా తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ నీలకంఠేశ్వరరావు, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, దళిత బహుజన ఐక్యవేదిక నాయకులు పలిగిరి కనకరాజు, కులవివక్ష వ్యతిరేక సంఘం అధ్యక్షులు ఎర్రోళ్ల నరేష్, బిసి ఐక్యవేదిక నాయకులు కనుకుంట్ల మల్లయ్య, వెంకటేష్ , రాములు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో రక్తదాన శిబిరం



**అగ్నిధార న్యూస్ మంచిర్యాల** మంచిర్యాల జిల్లా కేంద్రంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం జాతీయ రక్తదాన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకులో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎర్రం శెట్టి సంతోష్ అనే దాత తన ఓ పాజిటివ్ గ్రూప్ రక్తాన్ని 50వ సారి దానం చేయగా మరో 10 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, స్టేట్ పాట్రన్ మెంబర్ బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ వి.మధుసూదన్ రెడ్డి, సిబ్బంది మాధవి, స్వరూప, సుచరిత, రాజేష్ , మణికంఠ, శైలజ, అమ్మానాన్న స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జిమ్నాస్టిక్ పోటీలలో ఉదయ్ కిరణ్ కు బ్రాంజ్ మెడల్


**కానిస్టేబుల్ ఉదయ్ కిరణ్ ని అభినందించిన సీపీ**



**అగ్నిధార న్యూస్,(రామగుండం)::** రామ గుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పెద్దపల్లి పోలీస్ స్టేషన్ లో పనిచేస్తున్న పోలీస్ కానిస్టేబుల్ ఉదయ్ కిరణ్ సెప్టెంబర్ 19వ తేదీ నుండి 24 వ తేదీ వరకు న్యూఢిల్లీలో సిఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏడవ ఆల్ ఇండియా జూడో క్లస్టర్ జిమ్నాస్టిక్ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి బ్రాంజ్ మెడల్ సాధించారు. ఆల్ ఇండియా ఛాంపియన్ షిప్ పోటీల్లో బ్రాంజ్ మెడల్ సాధించిన కానిస్టేబుల్ ఉదయ్ కిరణ్ ను రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి ఐపిఎస్ (ఐజీ ) శనివారం సీపీ కార్యాలయం లో అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆటలు కేవలం దేహ దారుఢ్యానికే కాకుండా, ఆరోగ్యం, మానసికోల్లాసానికి కూడా దోహదపడ తాయని, భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని మరెన్నో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న పోలీస్ క్రీడాకారులను కూడా ప్రోత్స హిస్తూ, పోలీసుల క్రీడాకారులకు ఎల్లవేళలా అండగా ఉంటామని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎసిపి సారంగపాణి, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మోహన్ సిఐ ప్రదీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి భరోసా సీఎం కేసిఆర్

**రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**అగ్నిధారా న్యూస్,( రామగుండం):** తెలంగాణ పేద ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి కేసిఆర్ భరోసా నిలుస్తున్నరని రామగుండం కోరుకంటి చందర్ అన్నారు. శనివారం స్థానిక ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో అంతర్గాం మండలం అకేనపల్లి గ్రామానికి సముద్రాల అనూషకు 2 లక్షల ఎల్.ఓ.సి. స్దానిక కేసీఆర్ కాలనికి చెందిన ఉరకొండ చైతన్యకు 2 లక్షల 50 వేల ఎల్.ఓ.సి చెక్కులను ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద అనారోగ్య ప్రజలకు కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు ముందస్తుగా (లేటర్ ఆఫ్ క్రెడిట్ ) ద్వారా చెక్కులను అందచేయడం జరుగుతుందన్నారు. రామగుండం నియోజకవర్గం గత మూడున్నర సంవత్సరాల కాలంగా సుమారుగా 10 కోట్ల విలువ గల సిఎంఆర్ఎఫ్, ఎల్.ఓ.సి చెక్కులను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంతోష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వయో వృద్ధుల పట్ల ప్రేమతో ఉండాలి

**వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి 14567 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు**

**కుటుంబ వ్యవస్థలో వయోవృద్ధులది కీలకపాత్ర**



**అగ్నిధారన్యూస్( పెద్దపల్లి)** శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధ మహిళల స్తితిస్థాపకత, సహకారం అనే థీమ్ తో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వి. లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్ లు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వి. లక్ష్మీనారాయణ మాట్లాడు తూ, వయో వృద్ధుల పట్ల ప్రేమతో, బాధ్యతాయుతంగా, గౌరవంగా మెలగాలని అన్నారు. వారు జీవితంలో ఎదుర్కొన్న వొడి దుడుకులతో సమస్యలు రాకుండా భావి తరాలకు మార్గదర్శకులుగా ఉంటూ సన్మార్గంలో నడిపిస్తారని, మనల్ని కంటికి రెప్పలా చూసుకున్న తల్లిదండ్రులను వయసు మళ్ళిన తర్వాత వారిని జాగ్రత్తగా చూసుకోవాలని, ఇది మన బాధ్యత అని, బాధ్యతను విస్మరించరాదని అన్నారు. వయోవృద్ధులను వేదింపులకు గురి చేస్తే శిక్షహర్హులవుతారని, వారి సంరక్షణకు చట్టాలు ఉన్నాయని, వయో వృద్ధుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు సదుపాయాలు కల్పించిందని అన్నారు. వృద్ధుల సంరక్షణ చట్టం ప్రకారం పిల్లలందరికీ సమాన బాధ్యత ఉంటుందని తెలిపారు. ప్రస్తుత సమాజంలోని కుటుంబ వ్యవస్థలలో వృద్ధుల పాత్ర తగ్గిపోవడం వల్ల ఆత్మస్థైర్యం తగ్గుతుందని అదనపు కలెక్టర్ అన్నారు. కుటుంబ వ్యవస్థలో వయోవృద్ధులు చురుగ్గా ఉంటూ మంచి మార్గం, విలువలు చిన్నప్పటినుంచి పిల్లలకు నేర్పిస్తే చిన్న చిన్న సమస్యలకు, ఆత్మహత్యలు, వైవాహిక జీవితాలలో విడాకులు తీసుకోవడం తక్కువ అవుతాయని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో డే కేర్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్ కృషి చేస్తున్నారని ప్రభుత్వం త్వరలో మంజూరు చేస్తుందని అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలో సేవాభావంతో వృద్ధాశ్రమం నడుపుతున్న నిర్వాహకులను అదనపు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డి. డబ్ల్యూ. ఓ. రౌఫ్ ఖాన్, సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు చంద్రమౌళి, పిటి స్వామి, జీవీ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో తెలంగాణా ముందంజ

-మొదటి పేజి తరువాయి

ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రారంభించిన సీఎం కేసీఆర్ ప్రతిమ రిలీఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రారంభించిన సీఎం కేసీఆర్

ప్రతిమ రిలీఫ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వైద్య రంగానికి పెద్దపీట వేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇవాళ తిట్టిపోసిన కేంద్ర మంత్రులు మళ్లీ ప్రభుత్వ పథకాలు బాగున్నాయని రేపే అవార్డులు ఇస్తారని కేసీఆర్ అన్నారు. అందర్నీ కలుపుకుపోయే ఈ దేశంలో విద్వేషాలు రగలొద్దు.. విద్వేష రాజకీయాలను గ్రహించి యువత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి కేసీఆర్ సూచించారు.

భారతదేశం దేశం చాలా గొప్ప దేశం. సహనశీలత దేశం. అవసరమైన సందర్భాల్లో త్యాగాలకు సిద్ధపడే దేశం. పోరాటాలతో ముందుకు పోయే దేశం అని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. అందర్నీ కలుపుకుపోయేటటువంటి అద్భుతమైన దేశం అన్నారు కేసీఆర్. పూలబోకే లాంటి గొప్ప దేశం. ప్రేమతో బ్రతికే ఈ దేశంలో కొద్ది మంది దుర్మార్గులు.. వాళ్ల స్వార్థ, నీచ ప్రయోజనాల కోసం విషబీజాలు నాటే ప్రయత్నాలు చేస్తున్నారు. అది ఏ రకంగా కూడా సమర్థనీయం కాదు అని కేసీఆర్ పేర్కొన్నారు.

భవిష్యత్ మీది.. భారతదేశం మీదన్న కేసీఆర్

నా వయసు అయిపోతుంది. 68 ఏండ్లు కంప్లీట్ కావొస్తుంది. భవిష్యత్ మీది.. ఈ భారతదేశం మీది. విద్యార్థులుగా, యువకులుగా ఈ దేశాన్ని గొప్ప దేశంగా తీర్చిదిద్దుకునే కర్తవ్యం మీ మీద ఉంటుందని కేసీఆర్ తెలిపారు. మెడికల్ విద్యతో పాటు సామాజిక విద్యను కూడా పెంపొందించుకోవాలి. పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ముందుకు పోవాలి అని కేసీఆర్ సూచించారు.

తెలంగాణా అన్ని రంగాల్లో ముందంజలో ఉంది

ఇక్కడున్న విద్యార్థులకు అన్ని విషయాలు తెలుసు.. ఈ నవీన సమాచార విప్లవం ప్రపంచ వ్యాప్తంగా విస్తరిస్తుంది. ప్రతి



ఒక్కరూ అద్భుతమైన జ్ఞానాన్ని సముపార్జిస్తున్నారు సీఎం కేసీఆర్. తెలంగాణ ప్రజల అండతో ఉద్యమం సాగించి, రాష్ట్రాన్ని సాధించామన్నారు. అనేక రంగాల్లో తెలంగాణ నంబర్ వన్‌గా ఉందన్నారు. తెలంగాణ జీఎస్‌డీపీ ఎక్కువగా ఉంది. పరిశుభ్రత, పచ్చదనంతో పాటు అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాము. తెలంగాణ ప్రజల్లో అద్భుతమైన చైతన్యం ఉంది. అన్ని వర్గాల ఆకాంక్షల మేరకు పని చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు.

**కేంద్రం వివక్ష చూపినా వైద్య రంగంలో మిషన్‌తో ముందుకు వెళ్తున్నాం**

కేంద్రం తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపినప్పటికీ తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకున్నామని కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోని మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడానికి నిర్ణయం తీసుకుని, ఆ దిశగా రూరల్ హెల్త్ మిషన్ తో ముందుకు వెళ్తున్నామని సీఎం కేసీఆర్ తెలిపారు. గతంలో ఉన్న కాలేజీలతో పోల్చుకుంటే తెలంగాణ రాష్ట్రంలో మెడికల్ కళాశాల సంఖ్య గణనీయంగా పెరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసే మెడికల్ కళాశాలతో పాటు, ప్రైవేటు రంగంలో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కళాశాలలకు కూడా ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని కెసిఆర్ వెల్లడించారు.

**33 జిల్లాల్లో 33 మెడికల్ కళాశాలల ఏర్పాటుకు కృషి**

కొత్తగా తెలంగాణ రాష్ట్రంలో 12 మెడికల్ కాలేజీలు తెచ్చుకున్నామన్నారు. కేంద్రం సహకరించకున్నా.. 33 జిల్లాల్లో 33 కాలేజీలు ప్రారంభించుకుంటున్నామన్నారు. ప్రస్తుతం 6500 మెడికల్ సీట్లు అందుబాటులో ఉన్నాయన్న సీఎం కేసీఆర్ హరీశ్‌రావు సారథ్యంలో ఇది సాధ్యమైందన్నారు. 2014కు ముందు 2800 మెడికల్ సీట్లు ఉండేవి. ఇప్పుడు 6500 మెడికల్ సీట్లు ఉన్నాయి.

అన్ని మెడికల్ కాలేజీలు అందుబాటులోకి వస్తే దాదాపు 10 వేలు కూడా దాటే అవకాశం ఉంది. మన విద్యార్థులు రష్యా, ఉక్రెయిన్‌కు వెళ్లే అవకాశం కూడా రాదు. పీజీ సీట్లు 1150 ఉంటే, ఇప్పుడు ఆ సంఖ్య 2500కు చేరింది. ఆరోగ్య రంగంలో చాలా బాగా పురోగమిస్తున్నామన్నారు . తెచ్చుకున్న తెలంగాణ దేశానికే ఒక మార్గదర్శకంగా మారిందన్నారు కేసీఆర్. ఉద్యమ సమయంలో చెప్పిన మాటలు ఇప్పుడు నిజం అవుతున్నాయన్నారు. కేంద్ర మంత్రులపై ముఖ్యమంత్రి కేసీఆర్ మరోసారి ఫైర్ అయ్యారు. రాజకీయాల కోసం కేంద్ర మంత్రులు కేసీఆర్‌ను, మంత్రులను తిట్టిపోతారని, కేంద్ర మంత్రులు వచ్చి తిట్టిపోయిన మరునాడే రాష్ట్రానికి అవార్డులు వస్తున్నాయని తెలిపారు. వరంగల్‌లో ప్రతిమ మెడికల్ కాలేజీని ఆయన ప్రారంభించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేసీఆర్ ప్రసంగించారు. తెలంగాణ ప్రజల అండతో ఉద్యమం సాగించి, రాష్ట్రాన్ని సాధించామన్నారు.

ఉద్యమ సమయంలో చెప్పినవన్నీ ఇవాళ సాకారం అయ్యాయి. తెలంగాణ జీఎస్‌డీపీ ఎక్కువగా ఉంది. పరిశుభ్రత, పచ్చదనంతో పాటు అనేక రంగాల్లో ముందంజలో ఉన్నాము. తెలంగాణ ప్రజల్లో అద్భుతమైన చైతన్యం ఉంది. అన్ని వర్గాల ఆకాంక్షల మేరకు పని చేస్తున్నాం. ఆరోగ్యం రంగంలో కూడా అద్భుతాలు సాధించాం. మరిన్ని విజయాలు సాధించాలి. తెచ్చుకున్న తెలంగాణ దేశానికే ఒక మార్గదర్శకంగా మారింది' అని కేసీఆర్ వ్యాఖ్యానించారు.

## నవంబర్‌లో మునుగోడు ఉప ఎన్నిక: బీజేపీ నేత సునీల్ బన్సల్



తెలంగాణలో ఆసక్తి రేకెత్తిస్తున్న మునుగోడు ఉప ఎన్నిక నవంబర్ నెలలో జరిగే అవకాశం ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆ పార్టీ తెలంగాణ ఇంచార్జ్ సునీల్ బన్సల్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికపై పార్టీకి చెందిన కీలక నేతలతో సమీక్ష కోసం శనివారం తెలంగాణ వచ్చిన ఆయన మునుగోడు పరిధిలోని చౌటుప్పల్‌లో కీలక సమావేశాన్ని నిర్వహించారు. మునుగోడు ఉప ఎన్నిక బీజేపీ అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో పాటు, ఉప ఎన్నిక కోసం ఇప్పటికే నియమించిన స్టీరింగ్ కమిటీ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన సునీల్ బన్సల్.. నవంబర్ మొదటి వారంలో లేదంటే రెండో వారంలో మునుగోడు ఉప ఎన్నిక జరగనుందని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించి తీరుతుందని ఆయన అన్నారు. ఆయా మండలాల ఇంచార్జ్‌లుగా నియమితులైన నేతలంతా నియోజకవర్గంలోనే ఉండాలని ఆయన సూచించారు. ఉప ఎన్నికను సీరియస్‌గా పరిగణించాలని ఆయన సూచించారు.

## మరింత తగ్గిన వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధర



వాణిజ్య ఎల్పీజీ వినియోగదారులపై కొంత భారం తగ్గింది. 19 కిలోల ఎల్పీజీ సిలిండర్ ధరను తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వరంగ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు నిర్ణయాన్ని ప్రకటించాయి. ఢిల్లీలో రూ.25.50, కోల్ కతాలో రూ.36.50, ముంబైలో రూ.32.50, చెన్నైలో రూ.35.50 చొప్పున ధర తగ్గింది. తగ్గింపు తర్వాత మార్కెట్ ధర ఢిల్లీలో రూ.1,859గా ఉంది. కోల్ కతాలో రూ.1,959, ముంబైలో రూ.1,811.50గా ఉంది. చెన్నై మార్కెట్లో రూ.2,009.50కు దిగొచ్చింది. గత నెల 1వ తేదీన 19 కిలోల వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధర రూ.91.50 తగ్గడం గమనార్హం. దేశవ్యాప్తంగా ఎల్పీజీ ధరలు ఒకే విధంగా ఉండవు. రవాణా, ఇతర పన్నులతో కలుపుకుని ధరల్లో మార్పు ఉంటుంది. అంతర్జాతీయ మార్కెట్లో ధరలు తగ్గిన ఫలితం ఇక్కడి ధరలపై ప్రభావం చూపించింది. ఇక గృహ వాణిజ్య సిలిండర్ ధరల్లో ఎటువంటి మార్పు లేదు.

# దేశ భవిష్యత్‌ను మార్చే యాత్ర.!

-మొదటి పేజి తరువాయి

స్పందన.. రెట్టింపు ఉత్సాహం నింపుతామన్న రేవంత్ రెడ్డి.. మహారాష్ట్ర భారత్ జోడో యాత్ర పరిశీలన బృందం హైదరాబాద్ కు చేరుకున్నారని, కర్ణాటకలో 22రోజులు, ఏపీలో 4 రోజులు జోడో యాత్ర సాగుతుందని, ఆ తర్వాత అక్టోబర్ 24న రాహుల్ గాంధీ జోడో యాత్ర తెలంగాణలోకి ప్రవేశిస్తుందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు. తెలంగాణలో యాత్ర ముగిసిన తరువాత మహారాష్ట్రలోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. జోడో యాత్రపై ఒకరికొకరం సమన్వయం చేసుకోవాలని నిర్ణయించుకున్నామని, తెలంగాణ, మహారాష్ట్ర నేతలతో కలిసి సమన్వయ బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని ఈ సందర్భంగా చర్చించుకున్నట్టు రేవంత్ తెలిపారు.



**జోడో యాత్రను విజయవంతం చేస్తాం..**

నేతల కీలక భేటీలో పీసిసి ఛీఫ్ కర్ణాటకలో కూడా మహారాష్ట్ర, తెలంగాణ నేతలు పర్యటించాలనే అంశంపై చర్చించామన్నారు రేవంత్ రెడ్డి. చరిత్రలో ఒక కీలకమైన ఈ యాత్రలో పాల్గొనడం తమకు గొప్ప అవకాశమని, ఆనాడు గాంధీ చేపట్టిన దండి యాత్రలో యావత్ భారత దేశం ఏవిధంగా ఏకతాటిపై వచ్చిందో ఇప్పుడు అదే విధంగా భారత్ జోడో యాత్ర ద్వారా మళ్లీ ఏకాభిప్రాయం వస్తుందన్నారు రేవంత్ రెడ్డి. అంతే కాకుండా రాహుల్ యాత్ర చరిత్రలో నిలిచిపోతుందని, దేశ భవిష్యత్ ను మార్చే యాత్ర భారత్ జోడో యాత్ర అని మరోసారి రేవంత్ రెడ్డి స్పష్టం చేసారు.

అన్ని రాష్ట్రాల నేతలతో సమన్వయం.. కర్నాటకలో కూడా తెలంగాణ నేతలు పాల్గొంటారన్న రేవంత్ తెలంగాణలో యాత్ర ముగిసిన తరువాత మహారాష్ట్రలోకి ప్రవేశిస్తుందని రేవంత్ రెడ్డి తెలిపారు. జోడో యాత్రపై దేశ వ్యాప్తంగా సమన్వయం చేసుకోవాలని నిర్ణయించుకున్నామన్నారు. తెలంగాణ, మహారాష్ట్ర నేతలతో కలిసి సమన్వయ బృందాన్ని ఏర్పాటు చేసుకోవాలని సమావేశంలో చర్చించినట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. కర్ణాటకలో కూడా మహారాష్ట్ర, తెలంగాణ నేతలు పర్యటించాలనే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సీఎల్పీ నేత భట్టివిక్రమార్క, మహారాష్ట్ర సీల్పీ నేత బాల సాహబ్ తోరాట్, ఎమ్మెల్యేలు, ఏఐసీసీ సెక్రెటరీలు సోనాల్ పటేల్, ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.


ఏఐసీసీ అధ్యక్ష ఎన్నికలకు మల్లికార్జున్ ఖర్గే..

అభ్యర్థిత్వాన్ని స్వాగతిస్తున్నామన్న మల్లు రవి ఇదిలా ఉండగా కర్నాటకకు చెందిర మల్లికార్జున ఖర్గే 11 సార్లు ఎమ్మెల్యే, ఎంపీగా ఎన్నికయ్యారని, ప్రభుత్వ మరియు ప్రజా జీవితంలో అపారమైన అనుభవం కలిగి ఉన్నారని మాజీ ఎంపీ, టీపిసిసి ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లు రవి స్పష్టం చేసారు. ఖర్గే రాజ్యాంగం ప్రకారం నిరంతరంగా మార్పు కోసం కృషి చేస్తున్నారని, ఆయన మార్పు కోసం పనిచేయడం లేదని ఎవరైనా అంటే అది తప్పు అవుతుందని, అందుకే ఆయనకు మేము మద్దతునిస్తున్నామన్నారు రవి. అంతే కాకుండా ఏఐసీసీ అధ్యక్ష ఎన్నికల్లో విజయాన్ని అందుకుటామనే ధీమాను కూడా మల్లు రవి వ్యక్తం చేసారు.

# తగ్గేదెవరో నెగ్గేదెవరో

**అగ్నిధారన్యూస్ (పెద్దపల్లిజిల్లా)** వారం రోజుల క్రితం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఓదెల మండలంలో మానేరు పరివాహ ప్రాంతాలైన గుంపుల గూడెం పో త్కపల్లి గ్రామాలలో ఇసుక అక్రమ రవాణాతో ఆయా గ్రామాలలో రహదారులు దెబ్బతిన్నాయని వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ, పాదయాత్ర చేపట్టిన విషయం తెలిసిందే ,ఈ పాదయాత్ర అనుకోని మలుపులు తిరుగుతూ ఇసుక అక్రమ వ్యవహారం వైపుకు మళ్లింది. నియోజకవర్గంలో అక్రమ ఇసుక దందా జోరుగా సాగుతుందని పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు నేటికీ బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. అందులో అధికారులతో, పాటు పాలక, ప్రతిపక్ష , నాయకులకు అందరికీ ముడుపులు ముట్టాయని ఆరోపణలు బలంగానే వినబడుతున్నాయి. ఈ తరుణంలో చింతకుంట విజయ రమణారావు చేపట్టిన పాదయాత్రలో పోత్కపల్లి వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, ఇసుక అక్రమ రవాణా చేసేవారి నుండి నాకు ముడుపులు ముట్ట లేదని అక్టోబర్ 2 తారీకు రోజున ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో తడిబట్ట స్నానం చేసి శివలింగంపై ప్రమాణం చేస్తాను అన్నారు. అందుకు ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కూడా తనకు ఇసుక ముడుపులు ముట్ట లేదని ఓదెల మల్లికార్జున స్వామి పైన ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. అందుకు మరునాడు గుంపుల గ్రామంలో ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్పందిస్తూ సరియైన సమయంలో సరైన విధంగా సమాధానం చెప్తానని అన్నారు.ఎవరు అవినీతిపరులు అక్రమార్కు లో ప్రజలు తేలుస్తారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఓదెల మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి ప్రెస్ మీట్ లు పెట్టి మరి ఒకరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకున్నారు. అయినప్పటికీ నేటి సవాల్ లో ఓదెల మల్లన్న గుడికి ఏ పార్టీ నాయకులు వస్తారు, ఏ పార్టీ నాయకులు రారో చూడాలి ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే గుడి వద్దకు వస్తే ఏం జరుగుతుందో చూడాలని నియోజకవర్గ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. కానీ పోలీస్ శాఖ జరుగుతున్న తంతును నిచితంగా పరిశీలిస్తుంది. లా అండ్ ఆర్డర్ పరిస్థితుల దృష్ట్యా అధికార ప్రతిపక్ష నాయకులను ఓదెల దేవస్థానం వద్దకు వెళ్లి శివలింగం పైన ప్రమాణం చేసే అంత అవకాశం ఇవ్వకపోవచ్చు చూడాలి మరి ఏం జరుగుతుందో.

## ముదిరాజులు రాజకీయంగా ఎదగాలి



**అగ్నిధారన్యూస్ (పెద్దపల్లి)** ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్ ,శనివారం జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ప్రగతి మత్స్య కార్మిక సేవా సమితి పెద్దపల్లి మండల అధ్యక్షుడు సబ్బు సతీష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిదిగా వ్యవస్థాపక అధ్యక్షుడు ఉస్తేం శ్రీనివాస్ ముదిరాజ్ హాజరై మాట్లాడుతూ రాజకీయంగ,సామాజికంగా,ఆర్థికంగా ముదిరాజులకు తోడ్పాటు నందించడంలో భాగంగా ప్రభుత్వం కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.మత్స్య కార్మికులకు సబ్సిడీ రుణాలను మజూరు చేసి నిరుద్యోగ యువతకు చేయూతనందించాలని కోరారు.18 సంవత్సరాలు నిండిన ముదిరాజు లకు మత్స్య కార్మికుల సభ్యత్వాన్ని ఇవ్వాలని కోరారు.రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఓటర్లను కలిగి ఉన్న ముదిరాజ్ సామాజిక వర్గాన్ని అన్ని రంగాల్లో ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మృతి చెందిన మత్స్య కార్మికులకు రూ.10 లక్షలు భీమా వర్థింప జేసేలా ప్రభుత్వం ప్రత్యేక పథకాన్ని రూపొందించాలని డిమాండ్ చేశారు.అనంతరం పెద్దపల్లి మండల అధ్యక్షుడు సబ్బు సతీష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గాన్ని నియమించారు. మండల ఉపాధ్యక్షుడుగా కలవేన శ్రీనివాస్,ప్రదాన కార్యదర్శి కారుపాలక రమేష్,కార్యద ర్శులుగా కీసర శంకర్,కలవేన శ్రీనివాస్,మండల డైరెక్టర్ యజ్ఞం సతీష్, మండల యూత్ కార్యదర్శి జయప్రకాష్ నారాయణ లకు నియామక పత్రాలను అందజేశారు.

## సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి** కాల్వశ్రీరాంపూర్ మండలం జాఫర్ ఖాన్ పేట్ గ్రామానికి చెందిన కృప కి సీఎంఆర్ఎఫ్ ద్వారా 1,50,000/- ఒక లక్ష యాభై వేల రూపాయల ఎల్ ఓ సి చెక్కును నిమ్స్ హాస్పిటల్) ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను తీసుకురావడమే కాకుండా, అనారోగ్య కారణాల వల్ల ఆసుపత్రుల పాలైన వారికోసం కూడా సీఎం సహాయ నిధి పేరుతో ఆర్థిక సహాయం చేసి నష్టపోయిన కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, పిఎసిఎస్ డైరెక్టర్ మేకల కుమార్ తదితరులున్నారు.

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

**ఆర్టీసీ ఎండి సజ్జనార్ వేలికి గాయం**

**గాయాల పాలైన నలుగురిని ఆసుపత్రికి తరలింపు**

**అగ్నిధారన్యూస్ (పెద్దపల్లి జిల్లా)** శనివారం సాయంత్రం ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కారు ఆటో ఢీకొన్న ఘటన పెద్దపల్లి జిల్లాలో జరిగింది. పాలకుర్తి మండలం ధర్మారం క్రాస్ రోడ్డు వద్ద కొద్ది సేపటి క్రితం ఈ ప్రమాదం చోటుచేసుకుంది.దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు గాయాల పాలు కాగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కు స్వల్ప గాయాలయ్యాయి. సజ్జనార్ హైదరాబాదు నుండి మహారాష్ట్రకు వెళుతుండగా ధర్మారం క్రాస్ రోడ్ వద్ద రామగుండం వైపు వెళ్తున్న ఆటో ఒక్కసారిగా రాజీవ్ రహదారి పైకి రావడంతో ఈ యాక్సిడెంట్ జరిగినట్టు తెలుస్తోంది.ప్రమాదంలో రామగుండం మండలం మల్యాలపల్లి గ్రామానికి చెందిన నాగరాజు, లక్ష్మి లకు తీవ్ర గాయాలు అయ్యాయి అంతర్గాం మండలం రాయబండి గ్రామానికి చెందిన భూమయ్య, లక్ష్మి లకు స్వల్ప గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని పెద్దపెల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేసిన అనంతరం కరీంనగర్ కు తరలించారు. ఈ ప్రమాదంలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కుడి చేతి వేలుకు గాయమైంది.

## బతుకమ్మల నిమజ్జన ఏర్పాట్లు పరిశీలన

**మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి మమత రెడ్డి**



**అగ్నిధారన్యూస్ (పెద్దపల్లిటౌన్)** టౌన్ తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ సోమవారం రోజున నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం రోజు రోజు బతుకమ్మ నిమజ్జనం ఏర్పాట్లను పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ మమత రెడ్డి కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి మినీ ట్యాంక్ బండ్(ఎల్లమ్మ గుండమ్మ చెరువు)వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. ఈసందర్భంగా జరుగవల్సిన పనులు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పెద్దపల్లి పట్టణ పరిసర ప్రాంత ఆడపడుచులు ప్రశాంత వాతావరణంలో బతుకమ్మ పండుగ వేడుకలు జరుపుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు కో అప్షన్ సభ్యులు మేనేజర్ శివప్రసాద్, సతీష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏర్పాట్లను పరిశీలించిన ఏసీపీ సారంగపాణి



**అగ్నిధారన్యూస్ (పెద్దపల్లిటౌన్)** సోమవారం రోజు నిర్వహించ తలపెట్టిన బతుకమ్మ నిమజ్జన కార్యక్రమం సందర్భంగా శనివారం రోజు పెద్దపల్లి పట్టణంలోని జెండా చౌరస్తా మినీ ట్యాంక్ బండ్ (ఎల్లమ్మ గుండమ్మ చెరువు)వద్ద పెద్దపల్లి ఏసిపి సారంగపాణి ఆధ్వర్యంలో జరుగు తున్న పనులను పరిశీలించారు. ఈసందర్భంగా బారికేడ్లు ఏర్పాటు, మినీ ట్యాంక్ బండ్ పై లైయిటింగ్స్ తదితర విషయాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల గకుండా బతుకమ్మ నిమజ్జను ఏర్పాట్లు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సిఐ ప్రదీప్ కుమార్,ఎస్ ఐ రాజేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్ పర్సన్ నాజీమీన్ సుల్తానా మోబిన్, మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్, సతీష్, మీర్ అహ్మద్,అనిల్ కుమార్,సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన జడ్పీటీసీ ఎంపీపీ




**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** మునిపల్లి మండలంలోని పోల్కంపల్లి ఖమ్మంపల్లి మునిపల్లి బోడపల్లి గ్రామాలలో అందోల్ ఎమ్మెల్యే ఛంటి క్రాంతికిరణ్ నాయకత్వంలో మండల అభివృద్ధి అధికారి రమేష్ చంద్ర కులకర్ణి మరియు తెరాస నాయకులతో కలిసి తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన జడ్పీటీసీ పైతర మీనాక్షీసాయికుమార్ ఎంపీపీ శైలజా శివశంకర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో మునుపెన్నడూ లేనివిధంగా ఆడపడుచులకూ పుట్టింటి పట్టుచీరలా బతుకమ్మ పండుగకు చీరలు పంపిణీ చేయడం హర్షణీయమణి తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాతే పండుగలకు గౌరవం దక్కిందనీ వారన్నారు తెలంగాణలో అనేక రకమైనటువంటి సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో నిలిచిన తెరాస ప్రభుత్వం అని వారన్నారు ఈ కార్యక్రమంలో తెరాస రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ మండల్ పార్టీ అధ్యక్షులు వారణాసి సతీష్ కుమార్ ఎంపీటీసీ శివలీల సర్పంచ్ రమేష్ సర్పంచ్ జాస్మిన్–గుడ్డుపటేల్ బిందు రామక్రిష్ణ నాగమణి టిఆర్ఎస్ మండల మైనార్టీ అధ్యక్షులు చీలపల్లి మౌలానా మండల నాయకులు రామకృష్ణ కుమ్మరి శేఖర్ ఆనంద్ భాస్కర్ రెడ్డి కరుణాకర్ పోల్కంపల్లి ఆనంద్ ఉపసర్పంచులు తుడుం శాంతమ్మ–సుభాష్ సలావుద్దీన్ రాజు పంచాయతీ కార్యదర్శులు అనిత రాజ్ కుమార్ రవికుమార్ రమేష్ గ్రామ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ,మ్యాతరి మాణయ్య మునిపల్లి నర్సింలు బోడపల్లి బసవరాజ్ రైతుబంధు అధ్యక్షులు ఈదులపల్లి చంద్రన్న రేషన్ డీలర్ మునీరుద్దిన్ బసవరాజ్ మహిళా సంఘాల నాయకులు వార్డుమెంబర్ లు చీలపల్లి ఎక్బాల్ బుర్రసురేష్ నాయకులు షారుఖ్ పటేల్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు




**అగ్నిధార న్యూస్ "(సంగారెడ్డి)"** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువుటద్దంగా నిలిచే బతుకమ్మ పండగ సందర్భంగా నారాయణఖేడ్ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి నిర్వహిస్తున్నా నారాయణఖేడ్ నియోజకవర్గ బతుకమ్మ సంబరాలకు విచ్చేసిన సంగారెడ్డి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పట్లోళ్ల మంజుశ్రీ జైపాల్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ "(సంగారెడ్డి)"** అక్టోబర్ 2 నాడు కొకాపెట్ లో బసవ భవన్ బూమి పూజా కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి తన్నీరు హరీష్ రావు జహీరాబాద్ ఎంపి బి బి పాటిల్ .తో బూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు బసవ భవన్ నిర్మా నానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పది కోట్ల రూపాయల నిధులు కేటాయించి కొక పెట్ లో రాష్ట్ర ప్రభుత్వం స్థలాన్ని కేటాయించి బావన నిర్మాణాన్ని చేపట్టడానికి బూమి పూజా కార్య క్రమం ఏర్పాటు చేస్తున్నారు ఈ కార్య క్రమంకి తెలంగాణ లోని 33 జిల్లాలనుంచి లింగాయత్ సమాజ్ నాయకులు లింగాయతలు రాష్టీయ బసవ ధాల్ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని జరా సంగం లింగయత్ సమాజ్ మండల అధ్యక్షులు ఎంపి శ్రీనివాస్ పాటిల్. తాలూకా నాయకులు సిద్ధన్న పాటిల్ . సాగర్. నాగేశ్వర్ సజ్జాన్ లు పేర్కొన్నారు జరా సంగం మండలం లోని అన్ని గ్రామాల లింగాయత్ సభ్యులు ప్రతి గ్రామం నుండి కొక పెట్ బసవ భవన్ బూమి పూజా కార్యక్రమానికి వచ్చి దాన్ని దిగ్విజయం చేయాలని కోరారు.

## వెంకటేశ్వర ఆలయానికి విరాళం



**అగ్నిధార న్యూస్ (కొడిమ్యాల)** మండల కేంద్రంలోని నూతనంగా నిర్మాణం జరుగుతున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాల యమునకు కొడిమ్యాల గ్రామానికి చెందిన ఏనుగు లచ్చి రెడ్డి – సుగుణ ల కుమారుడు కోడలు ఉద్యోగ రీత్యా అమెరి కాలో స్థిరపడిన తిరు పతి రెడ్డి–హారిక వీరి సంతానం సంధిని , శ్రీపాద ల కుటుంబం 50,116/ (యాభై వేల ఒక వంద పదహారు రూపాయలు) రాజ పోషకుల చందాదా రులుగా విరా ళం అందజేసినారు. విరాళం అందజేసిన దాతల కు అర్చకులు నాగరాజు రమేష్ స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి మంగ ళ శాసనములు తెలిపినారు. విరాళం అందించిన దాతల కుటు ంబానికి ఆలయ నిర్మాణ కమిటీ మరియు గ్రామస్తుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## ఘనంగా బతుకమ్మ సంబరాలు.



**అగ్నిధార న్యూస్ (కరీంనగర్)** జిల్లాలోని కెల్విన్ ఇంపల్స్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చింత సురేష్ కుమార్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మహిళలు, యువతులు పెద్దఎత్తున్న బతుకమ్మలతో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ మన తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే పండగా బతుకమ్మ అని ,తెలుగింటి ఆడపడుచులు అందరూ ఆనందంగా ,పండగ జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ గౌతమ్,ఆర్ ఎం ఓ డాక్టర్ ప్రశాంత్ మరియు మహిళలు ,యువతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సీఎం ఆర్ఎఫ్ చెక్కులు అందించిన జెడ్పీటీసీ ఎంపీపీ



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** మునిపల్లి మండలంలోని దాదాపుగా 10 గ్రామాలవారికి దాదాపుగా 10 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందోల్ ఎమ్మెల్యే ఛంటి క్రాంతికిరణ్ సహకారంతో అందజేసిన జడ్పీటీసీ పైతర మీనాక్షీసాయి కుమార్ ఎంపీపీ గౌడిగామ శైలజశివశంకర్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో అందోల్ ఎమ్మెల్యే ఛంటి క్రాంతికిరణ్ సహకారంతో మునుపెన్నడూ లేనివిధంగా పేదలకు మెరుగైన చికిత్స నిమిత్తం సీఎం ఆర్ఎఫ్ ఇస్తున్నారనీ పేదలకు భరోసా కల్పిస్తున్నారనీ వారన్నారు ఈ కార్యక్రమంలో తెరాస రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ ఎంపీటీసీ లక్ష్మీ నాగేష్ సర్పంచులు రమేష్ శ్రీనివాస్ మల్లేశం ప్రధాన కార్యదర్శి శశికుమార్ మండల పార్టీ ఉపాధ్యక్షులు గడ్డం భాస్కర్ తెరాస యూత్ ప్రెసిడెంట్ ఆనంద్ తక్కడపల్లి రైతుబంధు అధ్యక్షులు చంద్రయ్య అంతారం రైతుబంధు అధ్యక్షులు సిద్దన్న పాటిల్ నాయకులు ఐదులాపురం బక్కన్న చిన్నచిల్మడ మోహన్ దత్తు గౌడ్ తక్కడపల్లి సత్తయ్య తెరాస నాయకులు తుడుం సుభాష్ మాణయ్య పైసల్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధైర్యాన్ని మానసిక స్థైర్యాన్ని కోల్పోవద్దు

**సోలో సైకిల్ యాత్రికుడు నిరంజన్...**



**అగ్నిధార న్యూస్ (సంగారెడ్డి జిల్లా)** శనివారం రోజు జహీరాబాద్ పట్టణంలో శ్రామిక విజ్ఞన్ కేంద్రం వారు సైకిల్ యాత్రికునికి సన్మానం చేశారు. ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న కారణాలతో మానసికస్థితిని కోల్పోయి ఆత్మహత్యకు పాల్పడుతూ నిండు జీవితాలను కొంతమంది కోల్పోతున్నారని, వాటి పట్ల అవగాహన కల్పిస్తూ ఆత్మస్థైర్యాన్ని పెంచడం కోసం మానసికంగా స్థిరంగా ఉండాలని కోరుతూ అవగాహన కల్పించడం కోసం నాలుగు రాష్ట్రాలు 1500 కిలో మీటర్ల సైకిల్ యాత్ర నిర్వహిస్తున్నట్టు సోలో సైకిల్ యాత్రికుడు నిరంజన్ అన్నారు. జహీరాబాద్ గుండా వెళ్తున్న నిరంజన్ గారిని శ్రామిక్ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్వాగతించి, విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేయించి, ఆయన్ను ఘనంగా సన్మానించి సాగనంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రామిక్ విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ రాంచందర్, కోశాధికారి మహిపాల్, ప్రముఖ వైద్యులు డాక్టర్ విజయలక్ష్మి , తదితరులు దుర్గాప్రసాద్, రాజేష్, సంజనా, విష్ణు, ప్రజ్ఞ,సలీమ్,ముజాహిద్, అతిక్, హరీష్ పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం





**అగ్నిధార న్యూస్ (జగిత్యాల)** అంతర్జాతీయ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్ ,అడిషనల్ కలెక్టర్లు అరుణ శ్రీ,లత. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం వృద్ధుల సంక్షేమానికి,భద్రతకు,వారు గౌరవంగా జీవించేందుకు అవసరమైన సహాయం అందిస్తుంది. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో వృద్ధులకు నేనున్నానంటూ ఇంటికి పెద్దకొడుకు వలే ఆదుకుంటూ ఆసరాగా నిలుస్తున్నారు. రాష్ట్రంలో ఆసరా పెన్షన్ ద్వారా వృద్ధులకు నెలకు 2016/– అందిస్తున్న ఏకైక రాష్ట్రం మన తెలంగాణ, ముఖ్యమంత్రి ఒక్క కెసిఆర్ మాత్రమే.రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో కరీంనగర్, రంగారెడ్డి జిల్లాలో వృద్ధాశ్రమాలు నడుపబడు తున్నాయి. వయోవృద్ధుల సహాయార్థం 14567 టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయడమైనది. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ,డి డబ్ల్యు ఓ నరేష్ ,జిల్లాల సంక్షేమ అధికారులు, సీనియర్ సిటిజన్స్, ప్రతినిధులు పాల్గొన్నారు.

# దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** దసరా ఉత్సవాలను గతం కంటే ఘనంగా నిర్వహించాలని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. శనివారం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయా విభాగాల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం గోదావరిఖని పట్టణంలోని జవహర్‌లాల్ స్టేడియంలో నిర్వహించే దసరా ఉత్సవాలు రావణ దహనం ఘనంగా నిర్వహించాలని సూచించారు. మున్సిపల్ కార్పోరేషన్ సింగరేణి ఎన్టీపీసీ పోలీసు అధికారులు రెవెన్యూ వైరస్ ఆరోగ్య సిబ్బంది సమన్వయం తో దసరా ఉత్సవాల్లో తమ వంతు బాధ్యతలను చేపట్టనున్నారు. దసరా ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో రామగుండం నగర డిప్యూటీ మేయర్ నడిపి అభిషేక్ రావు రామగుండం మున్సిపల్ కమిషనర్ సుమన్ రావు తహశీల్దార్ జావేద్పాషా గోదావరిఖని వన్టౌన్ సీఐ రమేష్ బాబు ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్ కార్పొరేట్ సాగంటి శంకర్ కోఆప్షన్ సభ్యులు వంగ శ్రీనివాస్ గౌడ్ తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

**సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**అగ్నిధార న్యూస్ (తలకొండపల్లి)** తలకొండపల్లి మండలంలోని గౌరిపల్లి గ్రామంలో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి,సహకారంతో,స్వామి వివేకానంద యూత్,కి వాలీబాల్ కిట్టు ను ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సోదరులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి, అందజేయడం జరిగింది.వారు మాట్లాడుతూ క్రీడలు ఆడటం వలన మానసిక ఉల్లాసం,శరీర ధృఢత్వం శరీరానికి కావలసిన వ్యాయామం లభిస్తాయి అని అన్నారు. క్రీడలలో మంచి ప్రావీణ్యం కలిగిన వారిని ఐక్యత పౌండేషన్ ద్వారా ప్రోత్సహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరిపల్లి సర్పంచ్ అనురాధ నరేందర్ గౌడ్,ఐక్యత ఫౌండేషన్ సభ్యుడు నూనె రాఘవేందర్,చౌదర్ పల్లి చంద్రశేఖర్,మరియు యూత్ సభ్యులు సురేష్, శ్రీనువాస్,మహేందర్, క్రీడాకారులు,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**అగ్ని ధారన్యూస్ (తలకొండ పల్లి)** హైదరాబాద్ లోని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,నివాసంలో కల్వకుర్తి నియోజకవర్గం తలకొండ పల్లి మండలం లింగరావుపల్లి,గ్రామ పంచాయతీ కి చెందిన, మామిళ్ళపల్లి జలంధర్ రెడ్డి,కి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,సహకారంతో మంజూరైన ,రూ 32000, చెక్కును,ఆమనగల్ మార్కెట్ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి,సమక్షంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,చేతుల మీదగా అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలను సబ్బండ వర్గాలను ఆదుకుంటున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని అన్నారు. నిరుపేదలకు జబ్బు చేస్తే కార్పొరేట్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు,కు ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నరేందర్,ఎంపిటిసి సరిత గణేష్,జైపాల్ రెడ్డి,మాజీ ఎంపిటిసి లక్ష్మయ్య,ఆలేటి నారాయణ,నాయకులు, తదితరులు,పాల్గొన్నారు.

## గిరిజనల బంధువు కేసీఆర్,కు క్షీరాభిషేకం



**అగ్ని దారా న్యూస్ తలకొండపల్లి (ఆమనగ ల్)** అమనగల్ పట్టణం లో మరో సేవాలాల్ గిరిజన బంధావు,ముఖ్య మంత్రి కెసిఆర్ చిత్ర పటానికి రంగారెడ్డి జిల్లా ఎస్సీ,ఎస్టీ,యాక్ట్ విజిలెన్స్ కమిటీ మెంబర్ అనురాధ పత్య నాయక్, ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి,ఆధ్వర్యంలో పాలాభి షేకం చేయటం జరి గింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించిన మహానుభావుడు గిరిజనుల ఆరాధ్య దైవం ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, అని అన్నారు. అదేవిధంగా గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా చేసి తండాల రూపురేఖలు మార్చిన మహోన్నతమైన వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమం లో చెర్మన్ నాలాపురం శ్రీనివాస్ రెడ్డి,సర్పంచ్ సోనా, శ్రీను నాయక్,లక్ష్మణ్ నాయక్, జిర్యా నాయక్ ,శ్రీను,ఎంపీటీసీ సరిత, పంతునాయక్,ఉప సర్పంచ్ ప్రశాంత్,ఏఎంసి డైరెక్టర్ రమేష్ నాయక్, పూసల భాస్కర్,రైసల్ నాయక్,తర్యా నాయక్, హేమబావోజీ, రాజు,విజయ్ రాథోడ్,మలేష్ నాయక్, మాల్యానాయక్, గణేష్ నాయక్,కళ్యాణ్ నాయక్,అల్లాజీ,కేశవ్, జంగయ్య,విక్రమ్, చంద్రు నాయక్,శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కసిరెడ్డి సుడిగాలి పర్యటన



**అగ్నిధారన్యూస్ తలకొండపల్లి(ఆమనగల్ )** స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కశిరెడ్డి నారాయణ రెడ్డి,వివిధ కార్యక్రమాలలో భాగంగా, ఆమనగల్ మండలం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో మరియు వెల్దండ మండల కేంద్రంలో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి కోట శ్రీనివాస్,మాతృమూర్తి రాములమ్మ,చనిపోయిన విషయం తెలిసి ఆమె మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఇటీవల పిడుగుపాటుకు వెల్దండ మండలం బొల్లంపల్లి గ్రామ పంచాయతీ ఈదమ్మబండ తాండకి చెందిన నన్ను,రుక్మిణిలు చనిపోయిన విషయం తెలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఇరు కుటుంబాలకు, రూ10,000/– చొప్పున ఆర్థిక సహాయం అందించారు. పిడుగు పాటులో గాయపడిన కళ,కు రూ 2,000/– అందించారు. అనంతరం చెర్కూర్ గ్రామ పంచాయతీ లక్ష్మమ్మ, చనిపోయిన విషయం తెలిసి ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి,రూ5,000/– ఆర్థిక సహాయం అందించారు. హైదరాబాద్ లోని తమ నివాసంలో ఆమనగల్ మేడిగడ్డ తాండ కి చెందిన,వి లచ్చిరాం,కు రూ,1,00,000/– ఎల్ ఓ సి ఆరోగ్య ఖర్చుల నిమిత్తం అందిచారు. కార్యక్రమంలో,మండలయువ నాయకులు,మరియు ప్రజాప్రతినిధులు,పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**అగ్నిధార న్యూస్ (జగిత్యాల)** కోడీమ్యాల యువ నాయకులు గడ్డం లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కొడిమ్యాల స్కూల్ గ్రౌండ్ లో శనివారం మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ని సర్పంచ్ ఏలేటి మమత, నర్సింహా రెడ్డి టాస్ వేసి ప్రారంభించారు. టెన్నిస్ బాల్ తో ఆడుతున్న ఈ క్రికెట్ మ్యాచ్ లో వివిధ గ్రామాల నుండి 30 జట్లు పాల్గొంటు న్నాయని నిర్వాహాకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాముని శ్రీనివాస్,రిపోర్టర్స్ అడ్లగట్ట గంగాధర్, కొట్టాల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఏనుగు ఆదిరెడ్డి,మొహనాచారి నిర్వహకులు రాపర్తి లక్ష్మణ్, దేవిడ్ సన్, ఆసిఫ్,జిల్కర శ్రవణ్,బొగ రాకేష్, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com